క్లుప్తంగా

నియామకం

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని తుమ్మ న్నపల్లి గ్రామానికి చెందిన నర్రా శ్రీనివాస్‌రెడ్డిని రాష్ట్ర రెడ్డిసంఘాల ఐక్యవేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు వంచ సుదర్శన్‌రెడ్డి గురువారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు సంతోష్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన క్యాదర్శి నంది తిరుపతిరెడ్డి, నాయకులు గోగురి బాపురెడ్డికి శ్రీనివాస్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

చిగురుమామిడి: చిగురుమామిడికి చెందిన పోటు మల్లారెడ్డిని జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు వంచ సుదర్శన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి చింతల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గురువారం మల్లారెడ్డికి నియామక ఉత్తర్వులు అందించారు. వెంట చిగురుమామిడి రెడ్డి సంఘం అధ్యక్షుడుసంపత్‌రెడ్డి, సంజీవరెడ్డి, పన్యాల వాసుదేవరెడ్డి, జంగా రాజిరెడ్డి, సంది రాజిరెడ్డి పలువురు ఉన్నారు.

రామడుగు: మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన కోన్న వేణుగోపాల్‌రెడ్డిని జిల్లా కోర్డినేటర్‌గా నియామకం చేస్తూ వంచ సుదర్శన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. నాయకులు చింతల శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, భాస్కర్‌రెడ్డి, బాపురెడ్డి పాల్గొన్నారు.

ఇల్లందకుంట: మండలంలోని పాతర్లపల్లి గ్రామానికి చెందిన బైరెడ్డి రమణారెడ్డిని జిల్లా జాయింట్ సెక్రటరీగా, లక్ష్మాజిపల్లి గ్రామానికి చెందిన తాళ్ల పాపిరెడ్డిని జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నియమిస్తూ వంచ సుదర్శన్‌రెడ్డి నియామక పత్రాలను అందజేశారు.

ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌గౌడ్



తిమ్మాపూర్: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శిగా మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన నోముల శ్రీనివాస్‌గౌడ్ నియామకమయ్యారు. ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. నియామకానికి సహకరించిన శ్రీనివాస్, ఓరుగంటి ఆనంద్, ఎద్ల జోగిరెడ్డి, మోతే ఎల్లారెడ్డి, కరీంనగర్ జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామికి శ్రీనివాస్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

నడకతోనే ఆరోగ్యం



వాకర్స్‌ను అభినందిస్తున్న ప్రతినిధులు

మానకొండూర్: నడకతోనే మంచి ఆరోగ్యం లభిస్తుందని వాకర్స్ ఇంటర్నేషనల్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధులు అన్నమనేని సుధాకర్‌రావు, గుడిపాటి రమణారెడ్డి, గొట్టిముక్కుల రవీందర్, బి. జగదీశ్వర్‌గౌడ్, పెంచాల కిషన్‌రావు, దాసరి అశోక్ గురువారం అన్నారు. నూతనంగా ఏర్పడ్డ వాకర్స్ అసోసియేషన్ మానకొండూర్ కార్యవర్గాన్ని గురువారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో అభినందించారు. మానకొండూర్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు నందగిరి రమేశ్‌కుమార్, ఎలుకపెల్లి సుధాకర్, గసికంటి సంపత్, బొల్లం రామస్వామి, రొద్ద అంజయ్య, లక్ష్మణ్, మురళి, ఆంజనేయులు, తిరుపతి, రబ్బానీ, గసికంటి తిరుపతి, మధుసూదన్‌రెడ్డి, నాగరాజు, పాల్గొన్నారు.

పాడెమోసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



శంకరపట్నం: మండలంలోని గద్దపాక గ్రామానికి చెందిన పల్కల ప్రభాకర్‌రెడ్డి అంత్యక్రియల్లో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారయణ దంపతులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే పీఏ శ్రీనివాస్‌రెడ్డి తండ్రి ప్రభాకర్‌రెడ్డి బుధవారం రాత్రి పొలం వద్ద గుండెపోటుతో మృతిచెందారు. వెంట మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీ ఐలయ్య, బస్వయ్య, తిరుపతి, సదానందం ఉన్నారు.

బ్రిడ్జి నిర్మాణమే లక్ష్యం



మాట్లాడుతున్న ఉదయ్‌కుమార్, నాయకులు

గన్నేరువరం: మండలంలోని మైలారం మైసమ్మ గుట్ట నుంచి కరీంనగర్ వరకు మానేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి బ్రిడ్జి జేఏసీ ఆధ్వర్యంలో పోరాటం ఉధృతం చేయనున్నామని జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్‌కుమార్ తెలిపారు. గన్నేరువరంలో గురువారం చైర్మన్ ఆధ్వర్యంలో గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాలకు చెందిన నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. బ్రిడ్జి నిర్మాణమే లక్ష్యంగా రాబోయే రోజుల్లో అఖిలపక్షం నాయకులతో కలిసి కార్యాచరణతో ముందుకు వెళ్తామని తెలిపారు. జేఏసీ బెజ్జంకి మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, శ్రీనివాస్‌రావు, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, సీపీఐ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి, రవీందర్, చింటూ, లక్ష్మణ్, జగన్, సంపత్, సతీష్, అంజయ్య, పర్శరాములు, చంద్రయ్య, మల్లయ్య పాల్గొన్నారు.



గన్నేరువరంలో తడిసిన ధాన్యం కుప్పలు



వర్షపు నీటిని తొలగిస్తున్న రైతు

ఆరుగాలం కష్టం నీటిపాలు

గన్నేరువరం: మండలంలోని రైతులను గురువారం తెల్లవారుజామున కురిసిన వర్షం నట్టేట ముంచింది. కొనుగోలు కేంద్రంలో ఆరబెట్టిన ధాన్యం కుప్పలు తడిసిపోగా వరద నీటిలో ధాన్యం కొట్టుకుపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టమంతా నీటి పాలైందని వాపోయారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఉంటే నష్టం జరిగేది కాదని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. ఆయా గ్రామాల్లో కోతకు వచ్చిన వరి నేలవాలగా పత్తి తడిసి ముద్దయింది.



గునుకులకొండాపూర్‌లో నేలవాలిన వరి

ఉండేనా.. తొలగేనా..!

- అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలపై ముసుగు
- తిమ్మాపూర్ బస్టాండ్ సాక్షిగా మహనీయులకు అవమానం
- ఏళ్లు గడుస్తున్నా పట్టించుకునేవారే కరువు?



విగ్రహం వద్ద బందోబస్తు చేస్తున్న పోలీసులు(ఫైల్)

తిమ్మాపూర్: మండలం కేంద్రంలోని ఎల్ఎండీ పోలీస్‌స్టేషన్ పక్కన, ఆర్టీసీ బస్టాండ్ స్థలంలో రెండేళ్ల క్రితం దళితసంఘాల నాయకులు రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలు ఏర్పాటు చేశారు. రాత్రికి రాత్రే విగ్రహాలు పెట్టడంతో ఆర్టీసీ అధికారులు వాటిని ప్రారంభించొద్దంటూ అడ్డుకున్నారు. అనుమతి లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేయడంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. విగ్రహాలను ప్రారంభించకుండా రెండేళ్లుగా ఆర్టీసీ సిబ్బంది కాపలా ఉంటున్నారు. అయితే కొన్ని నెలల క్రితం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జగ్జీవన్‌రామ్ విగ్రహంపై ఉన్న ముసుగును దళిత సంఘాల నేతలు తొలగించారు. కానీ అప్రమత్తమైన ఆర్టీసీ అధికారులు అదే రోజు విగ్రహంపై ముసుగు వేయడంతో కథ మళ్లీ మొదటికే వచ్చింది. గత ప్రభుత్వం హయాం నుంచి దాదాపు రెండేళ్లుగా దళిత నాయకులు, ఆర్టీసీ అధికారుల మధ్య చర్చలు, వాగ్వాదం నడుస్తున్నా ఇప్పటివరకు ఆవిష్కరణకు నోచుకోకపోవడంతో మహనీయులకు అవమానం జరుగుతోందని దళితులు, బలహీన వర్గాలకు చెందినవారు ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక చొరవ తీసుకొని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వంతో మాట్లాడి మహనీయుల విగ్రహాల ఏర్పాటు దిశగా కృషి చేయాలని కోరుతున్నారు.

మందకృష్ణ దృష్టికి విగ్రహ ఆవిష్కరణ విషయం

విగ్రహాలను వెంటనే ఆవిష్కరించేలా కృషి చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు వంతడుపుల సంపత్, పార్నంది జలపతి హైదరాబాద్‌లో దళిత సంఘం జాతీయ నాయకుడు మందకృష్ణమాదిగను కలిసి వినతిపత్రం అందించారు. ఏళ్లుగా విగ్రహావిష్కరణకు నోచుకోక మహనీయులకు గౌరవం దక్కడం లేదని వెంటనే ఆర్టీసీ ఎండీ సజ్జనార్, రవాణాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

విద్యార్థులతో ప్రతిజ్ఞ



చొప్పదండి: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై దృష్టి సారించాలని యూనిసెఫ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కిషన్‌స్వామి కోరారు. మండలంలోని రుక్మాపూర్ శివారు మోడల్ స్కూల్‌లో గురువారం అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా కోఆర్డినేటర్ మాట్లాడుతూ.. తడి, పొడి చెత్త నిర్వహణ, వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు కడుక్కోవడం, వ్యాధుల బారిన పడకుండా ఉండటం వివరించారు. కార్యక్రమంలో వేణుగోపాల్‌రావు, దీక్షితుల శ్రీనివాస్, రమేశ్, రాజు, సుదాకర్, విజయ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీఐని వినియోగించుకోవాలి

హుజూరాబాద్‌రూరల్: సమాచారహక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధమని, సమాచారాన్ని తెలియజేసే బాధ్యత ప్రభుత్వంపై ఉందని ప్రభుత్వం వెంటనే సమాచార కమిషనర్లను నియమించాలని యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ తెలంగాణ కాంపీయన్ కమిటీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ గూడూరు స్వామిరెడ్డి అన్నారు. గురువారం కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజలు సమాచార హక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్టీఐ కింద వివరణ అడిగినప్పుడు అధికారులు స్పందించి వెంటనే దానికి సంబంధించిన వివరణ పత్రాలు విధిగా అందించాలన్నారు. గత పాలనలో సమాచార కమిషనర్లను నియమించలేదని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సమాచార కమిషనర్లను వెంటనే నియమించాలని కోరారు. కొన్ని వేల సంఖ్యలో సమాచారహక్కు చట్టం కింద వేసిన దరఖాస్తులు ఉన్నాయని వాటిని పరిష్కరించాలన్నారు. సమాచార హక్కు చట్టం పాఠ్యాంశాన్ని పదో తరగతిలో తిరిగి చేర్చాలని డిమాండ్ చేశారు. కమిటీ సభ్యులు సీహెచ్ జనార్దన్, బండి లక్ష్మ రెడ్డి, మొగిలయ్య, విల్సన్, కంకణాల జనార్దన్, తులసి లక్ష్మీమూర్తి, ఇల్లందుల సమ్మయ్య, వెంకన్న, శ్రీకాంత్ రాజేశం, స్వామి పాల్గొన్నారు.

ఉద్యోగుల సంరక్షణ చట్టం తేవాలి

హుజూరాబాద్‌రూరల్: ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉద్యోగుల కోసం సంరక్షణ చట్టం తేవాలని యాదగిరి శేఖర్‌రావు అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ప్రచారం నిర్వహించారు. రూ. పదిలక్షల హెల్త్ కార్డు, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పిస్తే ధీమాగా పని చేసుకుంటారని, కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల సంరక్షణ చట్టం ఏర్పాటు చేసేలా తనవంతుగా పోరాటం చేస్తానని పేర్కొన్నారు.

సేవకుడిలా పనిచేస్తా..

సైదాపూర్: పట్టభద్రుల ఎన్నికల్లో ఎమెల్సీగా గెలిపిస్తే సేవకుడిగా పనిచేస్తూ అందరికి అందుబాటులో ఉంటానని నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఉద్యోగాలు సాధించే విధంగా శిక్షణ ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల, మోడల్ స్కూల్ టీచర్స్ సమస్యలు పరిష్కారానికి పాటుపడతానన్నారు.

బోనస్ అమలు చేయాలి

గన్నేరువరం: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్నిరకాల వడ్లకు రూ.500 బోనస్ అమలు చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప వెంకన్న, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు బద్దం తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం గన్నేరువరంలో మాట్లాడారు. సన్నాలకే బోనస్ అంటూ ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో వర్షానికి ధాన్యం తడిసి రెతులు అవస్థలు పడుతున్నారని అన్నారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, నాయకులు లక్ష్మణ్, సుధాకర్, రవి, గ్రామశాఖ అధ్యక్షుడు ప్రభాకర్, డైరెక్టర్ రవి, శ్రీనివాస్, నగేష్, భూమయ్య, వెంకటరమణారెడ్డి, బాలయ్య, ఈదయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పరిహారం అందించండి



కూలిన ఇంటివద్ద కనకవ్వ(ఫైల్)

చిగురుమామిడి: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇల్లు కూలిపోవడంతో ఆశ్రయం లేకుండా అయ్యిందని, ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి పరిహారం అందలేదని మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన మావురపు కనుకవ్వ గురువారం తహసీల్దార్ రమేశ్‌కు వినతిపత్రం అందించారు. ఉన్న ఒక్క ఇల్లు కూలిపోవడంతో అద్దె ఇంట్లో ఉంటున్నానని, ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్తోమతలేనందున ఇందిరమ్మ పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని కోరారు. కలెక్టర్‌కు కూలిన ఇళ్ల జాబితా పంపించామని, పరిహారం మంజూరు కాగానే అందిస్తామని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రభుత్వం చేతిలో ఉందని తహసీల్దార్ తెలిపారు. ,

ఎల్వీపీ వేడుకలకు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు

జమ్మికుంట: హైదరాబాద్‌లోని ఎల్వీపీ కంటి ఆసుపత్రి వేడుకులకు జమ్మికుంట వాసి సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నరహరి, ప్రతినిధులు హాజరయ్యారు. ఎల్వీపీ చైర్మన్ నాగేశ్వర్‌రావు, ఐబ్యాంక్ మెడికల్ డైరెక్టర్ సునీతదాస్, నెట్‌వర్క్ డైరెక్టర్, డాక్టర్ సుజాత ప్రతినిధులను అభినందించి, ప్రశంసా పత్రం అందించారు. ఆయా ప్రాంతాల్లోని ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సన్మానం

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ గ్రామంలో విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న ట్రాన్స్‌కో ఉద్యోగులు శ్రీనివాస్, రమేశ్, వెంకటేశ్‌ను రైతులు గురువారం సన్మానించారు. గ్రామంలో అందుబాటులో ఉంటూ విద్యుత్ సమస్యలను తీర్చారని కొనియాడారు.

బాధ్యతల స్వీకరణ

గంగాధర: మండలంలోని ఆచంపల్లి విద్యుత్ ఏఈగా కరీంనగర్ నుంచి బదిలీపై వచ్చిన తోట రామ్మోహన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సువాయినాయక్ తీగలగుట్టపల్లికి బదిలీపై వెళ్లారు. విధుల్లో చేరిన ఏఈకి సిబ్బంది స్వాగతం పలికారు.

మానకొండూర్: మండలంలోని చెంజర్ల 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఈగా లక్ష్మణామూర్తి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఏఈగా విధులు నిర్వహించిన ఎం.రమేశ్ కరీంనగర్ ఇన్‌హౌజ్‌కు బదిలీపై వెళ్లగా, కరీంనగర్ సిటీ మీటర్ ఏఈగా విధులు నిర్వహించిన లక్ష్మణామూర్తి బదిలీపై చెంజర్ల ఏఈ విధుల్లో చేరారు,

దరఖాస్తులు ఆహ్వానం

రామడుగు: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో తొమ్మిది, పదోతరగతి విద్యార్థులకు సాంఘికశాస్త్రం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు అర్థశాస్త్రం బోధించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ నాగరాజు ఒక ప్రకటనలో కోరారు. ఎంఏ ఎకనామిక్స్, బీఈడీ చేసినఅర్హులు 19న పాఠశాలలో మధ్యాహ్నం నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు.

రాష్ట్ర స్థాయికి ఎంపిక



మానకొండూర్: మండలంలోని పోచంపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థిని ధరణి చిత్రలేఖనం పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైంది. కరీంనగర్ కళాభవన్‌లో గురువారం జిల్లా స్థాయి కళోత్సవ పోటీలు నిర్వహించగా ధరణి ఉత్తమ ప్రతిభ ప్రదర్శించింది. విద్యార్థినిని ప్రిన్సిపాల్ పద్మశ్రీ, గైడ్ టీచర్ శ్రీరాం శ్రీనివాస్, అధ్యాపక బృందం అభినందించారు.

కేజీబీవీ తనిఖీ

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం కేజీబీవీని గురువారం కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం, డైనింగ్‌హాల్, పరిసరాలను పరిశీలించారు. చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను తొలగించాలని స్పెషల్ ఆఫీసర్ మాధవికి సూచించారు.

అంతర్జాతీయ అవార్డు

చొప్పదండి: పట్టణానికి చెందిన తాళ్లపల్లి ఛత్రపతి శ్రీనివాస్ అంతర్జాతీయ ఫిల్మ్ అవార్డు అందుకున్నారు. ఒరిస్సాలోని భువనేశ్వర్ పట్టణంలో గురువారం జరిగిన అంతర్జాతీయ ఫిల్మ్ మేకర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో అవార్డును ప్రదానం చేశారు. కవి, రచయిత శ్రీనివాస్ నిర్మించిన లఘు చిత్రాలు ప్రజల మన్ననలు పొందడంతోపాటు ఉత్తమ నిర్మాతగా, రచయితగా గుర్తింపు పొందడంతో అవార్డు వచ్చిందని ఆయన తెలిపారు.

పండ్లు, వాటర్ బాటిళ్లు అందజేత



తిమ్మాపూర్: కరీంనగర్ అయ్యప్ప ఆలయం నుంచి గురువారం అయ్యప్పస్వాములు మహాపాదం చేపట్టారు. దాదాపు 50 రోజులు పాదయాత్రగా శబరిమలకు చేరుకోనున్నారు. ప్రతిరోజు 20 నుంచి 30 కిలోమీటర్లు పాదయాత్రగా వెళ్తూ ఆయా ప్రాంతాల్లోని ఆలయాల్లో స్వాములు బస చేస్తారు. కార్యక్రమం గడప నాగరాజు గురుస్వామి ఆధ్వర్యంలో కొనసాగుతుండగా అలుగునూర్ చౌరస్తాలో బుర్ర అంజయ్యగౌడ్ స్వాములకు పండ్లు, వాటర్ బాటిళ్లు అందజేశారు. ఈసందర్భంగా అంజయ్యగౌడ్ మాట్లాడుతూ.. గతేడాది మహాపాదం చేపట్టానని, తోటి స్వాములకు అయ్యప్పస్వామి సేవలో భాగంగా పండ్లు, వాటర్ బాటిళ్లు అందజేశానన్నారు.

గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠాపన వార్షికోత్సవం



పోచమ్మ తల్లి విగ్రహ ఊరేగింపులో గ్రామస్తులు, భక్తులు

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని పోతిరెడ్డిపేట గ్రామంలో భూలక్ష్మీ–మహాలక్ష్మీ విగ్రహ ప్రతిష్ఠాపన వార్షికోత్సవం పురస్కరించుకొని బుధవారం రాత్రి పోచమ్మ తల్లి విగ్రహాన్ని వీధుల గుండా ఊరేగించారు. ఈసందర్భంగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి మొక్కులు చెల్లించుకున్నారు. వార్షికోత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్దన్, మాజీ సర్పంచ్ పరంధాములు, సందెల వెంకన్న, కమిటీ చైర్మన్, మూల చంద్రశేఖర్‌రెడ్డి, మం తెన సురేందర్, డాక్టర్ మామిడి రమేశ్, కమిటీ సభ్యులు తంగెపల్లి సమ్మయ్య, చందుపట్ల రాజేందర్, జూపాక కృష్ణమూర్తి, పైడిపల్లి శ్రీనివాస్, కొండూరి సమ్మయ్య, శంకర్, వెన్నంపల్లి నాగరాజు, గాజె పోచయ్య ఉన్నారు.



నివాళి అర్పిస్తున్న హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక, కార్యాలయ ఉద్యోగులు



జమ్మికుంటలో కమిషనర్ అయాజ్, కౌన్సిలర్లు

వాల్మీకి మహర్షి జయంతి

హుజూరాబాద్‌రూరల్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఆశ్వయుజ పౌర్ణమిని పురస్కరించుకొని గురువారం వాల్మీకి మహర్షి జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా వాల్మీకి చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కమిషనర్ సమ్మయ్య, కార్యాలయ మేనేజర్ ఆర్.భూపాల్‌రెడ్డి, టీపీఎస్ఎస్ అశ్వినిగాంధీ, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిషన్‌రావు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

జమ్మికుంట: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కమిషనర్ ఎండీ అయాజ్ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో మేనేజర్ రాజిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్నకోటి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



చొప్పదండి: నివాళి అర్పిస్తున్న చైర్‌పర్సన్ నీరజ

చొప్పదండి: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో వాల్మీకి జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, కొత్తూరి మహేశ్, నాగరాజు, ప్రశాంత్‌కుమార్, మల్లేశం, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అలయ్ బలయ్ విజయవంతం చేయాలి

మానకొండూర్: తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలోని శ్రీసాయి గార్డెన్‌లో 20న నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమం విజయవంతం చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు కార్యకర్తలు, నాయకులకు సూచించారు. మానకొండూర్‌లో కార్యకర్తలతో గురువారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు హాజరవుతున్నారనికార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు రామంచ గోపాల్‌రెడ్డి, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గన్నేరువరం: అలయ్ బలయ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న కోరారు. గన్నేరువరంలో మాట్లాడారు. అనంతరం గన్నేరువరం మున్నూరుకాపు అధ్యక్షుడిగా ఎన్నికైన బొడ్డు బాలయ్యను నాయకులు శాలువాలతోసన్మానించారు. మాజీ జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, లక్ష్మణ్, సుధాకర్, రవి, గ్రామశాఖ అధ్యక్షుడు ప్రభాకర్, డైరెక్టర్ రవి, శ్రీనివాస్, నగేశ్, భూమయ్య, వెంకటరమణారెడ్డి, ఈదయ్య, శ్రీనివాస్, జగన్ పాల్గొన్నారు.



బాలయ్యను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

హుజూరాబాద్‌రూరల్: రాష్ట్రంలోని ప్రైవేట్ విద్యాసంస్థలకు ప్రభుత్వం పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే చెల్లించాలని బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పంజాల రేవంత్ గురువారం ప్రకటనలో కోరారు. ప్రభుత్వం సకాలంలో చెల్లించకపోవడంతో విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, విద్యా సంవత్సరం పూర్తయినా సర్టిఫికెట్లు అందక విద్యార్థులు ఉద్యోగ సాధనలో ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే ఫీజు బకాయిలను చెల్లించాలని కోరారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

చొప్పదండి: మండలంలోని చిట్యాలపల్లిలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. రామగుండం లయన్స్ క్లబ్ సభ్యులు రమాపతిరావు ఆధ్వర్యంలో ఆయన సోదరులు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం శిబిరం నిర్వహించి 120 మందికి పరీక్షలు చేయగా 38 మందికి ఆపరేషన్ అవసరం ఉందని గుర్తించి రేకుర్తి కంటి ఆసుపత్రికి సిఫారసు చేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, ఎన్నం మనోహర్, సురేశ్, రాజేశ్వర్‌రావు, మురళీధర్‌రావు, ఆనందరావు పాల్గొన్నారు.

'గురుకుల' నిర్వీర్యం తగదు

చొప్పదండి: గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గురుకుల వ్యవస్థను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేయడం తగదని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఒక్కో విద్యార్థికి రూ.లక్ష వరకు ఖర్చు చేసి సబ్బండ వర్గాలకు నాణ్యమైన విద్య అందించిన ఘనత బీఆర్ఎస్ సర్కారుదేనని, ప్రస్తుత సర్కార్ గురుకుల వ్యవస్థను నిర్వహించడంలో విఫలమవుతోందని, అసమర్థ కాంగ్రెస్ నాయకులకు బీఆర్ఎస్ పాలన గూర్చి మాట్లాడే అర్హత లేదని విమర్శించారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ఇల్లందకుంట: మానేరువాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను గురువారం పోలీసులు పట్టుకున్నారు. జమ్మికుంట మండలం విలాసాగర్‌కు చెందిన ట్రాక్టర్లను మండలంలోని టేకుర్తి,కనగర్తి శివారులో పట్టుకొని కేసు నమోదు చేశామని ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు.

గాలికుంటు నివారణ టీకాలు

సైదాపూర్: పశు వైద్యశిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ సంచాలకుడు వేణుగోపాలరావు సూచించారు. గురువారం మండలంలోని దుద్దెనపల్లి గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని సందర్శించి మాట్లాడారు. టీకాలు వేయించి పశువులను వ్యాధుల బారి నుంచి కాపాడుకోవాలన్నారు. గ్రామంలోని డైయిరీఫామ్‌ను సందర్శించి పాడి రైతులకు అవగాహన కల్పించారు. మండల పశువైద్యుడువిజేందర్‌రావు, సిబ్బంది మహేశ్, లాలు, సమ్మిరెడ్డి, శైలజ, గోపాలమిత్రలు తాళ్లపల్లి శ్రీనివాస్, శరత్, పాడి రైతులు పాల్గొన్నారు.

మానకొండూర్: మండలంలోని చెంజర్ల, రంగపేట గ్రామాల్లో గురువారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 279 పశువులకు టీకాలు వేశామని పశువైద్యాధికారులు తెలిపారు. వివిధ రకాల వ్యాధులు, నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్లు అరవిందరెడ్డి, సుష్మితా పాల్గొన్నారు.

పరామర్శ

మానకొండూర్: మండలంలోని గంగిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బండ మల్లారెడ్డి, మల్క నారాయణ ఇటీవల మృతి చెందగా మృతుల కుటుంబాలను గురువారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు పరామర్శించారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, రెడ్డిసంపత్‌రెడ్డి, కల్వల స్వామి, ఇడుమాల సంపత్, సొసైటీ చైర్మన్ పారిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి వెంట ఉన్నారు.